RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి203 పేజీలు 04శుక్రవారం09 జనవరి2026



## మేడారం జాతరకు కేసీఆర్‌కు ఆహ్వానం..

**మన సాక్షి గొంతుక డెస్క్** మేడారం మహా జాతర నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను ఆహ్వానించేందుకు మంత్రులు కొండా సురేఖ, సీతక్క.. ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌కు వెళ్లారు.కేసీఆర్ దంపతులకు పట్టు వస్త్రాలు పెట్టి మేడారం మహా జాతర ఆహ్వాన పత్రికను మంత్రులు అందించారు. అనంతరం, కేసీఆర్ దంపతులు కూడా మంత్రులను సన్మానించారు.ఆహ్వానం సందర్భంగా దాదాపు 20 నిమిషాలపాటు వారు మాట్లాడుకున్నారు. ఈ క్రమంలో మేడారంలో జాతర సందర్భంగా చేస్తున్న ఏర్పాట్లను కేసీఆర్‌కు వివరించినట్టుగా తెలిసింది. అనంతరం, మేడారం జాతరకు ఏదోఒక రోజు తాము హాజరు అవుతామని కేసీఆర్ చెప్పారని మంత్రులువెల్లడించారు



## ఐ-ప్యాక్ ఆఫీసుపై ఈడీ దాడులు

**మన సాక్షి గొంతుక డెస్క్** సాల్ట్ లేక్‌లోని ఐ-ప్యాక్ కార్యాలయం, ఐ-ప్యాక్ చీఫ్ ప్రతీక్ జైన్ నివాసంపై ఈడీ దాడులు చేసింది.మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు చేశారు. తమ ఐటీ సెల్ ఇంఛార్జ్ ప్రతీక్ జైన్ నివాసంలో జరిగిన దాడి రాజకీయ ప్రేరేపితమని ఆరోపించారు. ఏజెన్సీలు రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు.తమ ఐటీ సెల్ కార్యాలయంపై ఈడీ దాడులు చేసిందని... తమ ఐటీ సెల్ ఇన్‌ఛార్జ్ నివాసంలో సోదాలు చేసిందని మమతా బెనర్జీ అన్నారు. వారు (ఈడీ అధికారులు) తమ పార్టీ పత్రాలు, హార్డ్ డిస్క్‌లను స్వాధీనం చేసుకుంటున్నారని ఆరోపించారు. .



## ఫ్యాన్స్ అసోసియేషన్‌పై అనసూయ ఫైర్

మన సాక్షి గొంతుక డెస్క్ ఇటీవల టీవీ డిబేట్లలో అనసూయ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడినంటూ ఒక వ్యక్తి కనిపిస్తున్నారు. దీనిపై అనసూయ క్లారిటీ ఇస్తూ నన్ను ఫాలో అయ్యే వారంతా నా కుటుంబ సభ్యులే కానీ, నాకు ఫ్యాన్స్ అసోసియేషన్లు లేవు. ఆ వ్యక్తి ఎవరో నాకు తెలియదు. ఆయన మాటలు నాకు నచ్చలేదు.నా పేరు వాడుకుని కొందరు బతుకుతున్నారు. నన్ను వ్యక్తిగతంగా కలవకుండానే నా తరఫున మాట్లాడటం ఏంటి?“ అని మండిపడ్డారు.

## 25,000 కోట్లు దానం!

మన సాక్షి గొంతుక డెస్క్ అనిల్ అగర్వాల్ ఒక భావోద్వేగపూరిత పోస్ట్‌లో తన కుమారుడితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. “నేను సంపాదించిన దానిలో సింహభాగాన్ని సమాజ సేవకు ఉపయోగిస్తానని నా కొడుకు అగ్నివేష్‌కు గతంలోనే మాట ఇచ్చాను. అనిల్ అగర్వాల్ కుటుంబ నికర ఆస్తి విలువ దాదాపు 4.2 బిలియన్ డాలర్లు (సుమారు రూ. 35,000 కోట్లు). ఇందులో అత్యధిక భాగాన్ని ఆయన దానం చేయనున్నారు. అంటే దాదాపు రూ.25 వేల కోట్లు ఆయన దానం చేయనున్నట్లు తెలుస్తోంది.

## వాళ్లకు రాజకీయ పదవులు కావాలే...

**మన సాక్షి గొంతుక డెస్క్** రాష్ట్రంలో ఇప్పటి వరకు జరిగిన అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తమ సత్తా ఏమిటో చూపారని ఇక రాబోయే మున్సిపల్ ఎన్నికల్లోనూ పూర్తి స్థాయి మెజార్టీ సాధించి అన్ని మున్సిపాలిటీలపై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని కాంగ్రెస్ శ్రేణులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.గాంధీ భవన్‌లో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన పీసీసీ, పీఏసీ విస్తృత స్థాయి సమావేశంలో సీఎం పాల్గొన్నారు. పురపాలక ఎన్నికలు, పీబీ జీరామ్ జీ పథకం, తాజా రాజకీయాలపై ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం బీఆర్ఎస్, బీజేపీ సభలలో చర్చకు రావడం లేదు. ప్రజా సమస్యల కోసం ఈ రెండేళ్లలో బీఆర్ఎస్ నుంచి ఒక్క ఎమ్మెల్యే కూడా నా వద్దకు వచ్చి నిధులు అడగలేదు. వాళ్లకు రాజకీయ పదవులు కావాలే తప్ప ప్రజా సమస్యలపై పట్టింపు లేదనివిమర్శించారు.తెలంగాణలోని తొమ్మిది ఉమ్మడి జిల్లాల్లో భారీ బహిరంగ సభలు నిర్వహించనుంది. ఫిబ్రవరి 3 నుంచి 9వ తేదీ వరకు ఈ బహిరంగ సభలు నిర్వహించాలని తేదీలను ఫిక్స్ చేసింది. ఈ బహిరంగ సభల సమన్వయ బాధ్యతను రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అప్పగించింది



మన సాక్షి
గొంతుక
శుక్రవారం09 జనవరి2026

# ఈ పార్లమెంటు సమావేశాల్లోనే బీసీ బిల్లు ఆమోదించాలి




**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్** జనవరి 8 హైదరాబాద్ ఈనెల 31వ తేదీ నుంచి జరగనున్న శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో బీసీ రాజకీయ రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం నాడు ఆయన హైదరాబాదులోని హిమాయత్ నగర్ లోని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయం నుంచి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో.ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాల్సి ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల బీసీలు ఆ అవకాశాన్ని కోల్పోయారని త్వరలో మున్సిపల్ కార్పొరేషన్ మరియు ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో కనీసం వాటిల్లో అయినా చట్టబద్ధంగా 42% బీసీలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించే విధంగా బీసీ బిల్లు ఆమోదించి బీసీలకు అండగా నిలబడాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్రానికి చెందిన బిజెపి కేంద్ర మంత్రులకు ఆయన బహిరంగ విజ్ఞప్తి చేశారు.జనాభా దామాషా ప్రకారం ఏ కులానికి ఎంత శాతం జనాభా ఉన్నారో లెక్కించి అందుకు అనుగుణంగా అదే దామాషాలో రాజకీయ, ఆర్థిక, సామాజిక,,విద్యా,,ఉద్యోగ రంగాల్లో,,రిజర్వేషన్ కల్పిస్తే బిజెపికి వచ్చిన నష్టం ఏమిటో బహిరంగ ప్రకటన చేయాలని ఆయన సవాల్ విసిరారు బిజెపి పార్టీకి అండగా ఉన్నది కేవలం హిందువులు మాత్రమేనని ఆ హిందువుల్లో 90 శాతం మంది బీసీలేనన్న విషయాన్ని బిజెపి గ్రహించాలని బిజెపి గ్రహించినా గ్రహించకపోయినా బీసీలు చైతన్యవంతమై బీసీలకు ద్రోహం చేసిన బిజెపికి తగు గుణపాఠం చెపితే దిగి వస్తుందని ఆ విషయం పట్ల బిజెపిలోని బీసీలంతా ఆలోచన చేయాలని ఆయన వివరించారు.ఈ సమావేశం లో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ గీతపనివారాల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డీజే సాయిలు గౌడ్ తదితరులు పాల్గొన్నారు





## రోడ్డు మరమత్తులు లను తక్షణమే పరిష్కరించిన గ్రామ సర్పంచ్

**మన సాక్షి గొంతుక/ధూళిమిట్ట మండలం** సిద్దిపేట జిల్లా ధూళిమిట్ట మండల తోర్నాల గ్రామ పంచాయతీ పరిధి లోని తోర్నాల నుండి కొండరాజుపల్లి వెళ్ళు మార్గం లో రోడ్డు గుంతల మాయం కావడం వలన వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సమస్య తెలుసుకొని వెంటనే గ్రామ సర్పంచ్ రోడ్డు మరమ్మతులను చేపట్టడం జరిగిందని ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సుచిరిత ,గ్రామ సభ్యులు గోనెపల్లి మల్లేశం,మ్యాక యాదగిరి,చొప్పరి కనకరాజు, తాళ్లపల్లి శ్రీను,పేరం బాలరాజు, మ్యాక శేఖర్,తదితరులు పాల్గొనడం జరిగింది.

## చేర్యాల పెద్ద చెరువుకు నిధులు మంజూరు చేయించిన పల్లా రాజేశ్వర్ రెడ్డి



**మన సాక్షి గొంతుక, కొమురవెల్లి:** సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణ కేంద్రంలోని పెద్ద చెరువు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించిన జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి కీ కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన చిత్రపటానికి గురువారం రోజు బిఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. మూడు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేపించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు చేర్యాల పట్టణం లో పెద్ద చెరువును సందర్శించారు చెరువు కట్ట పై అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ అమృత్ పథకంలో భాగంగా చెరువు కట్ట స్థిరీకరణ చెరువు చుట్టూ రేలింగ్, లైటింగ్, వాకింగ్ ట్రాక్, చైన్ మెష్ ఫెన్సింగ్ మరియు సుందరీ కరణ పనులు త్వరలోనే పనులు పూర్తి అయి త్వరలోనే పూర్తిస్థాయిలో పట్టణ ప్రజలకు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. అలాగే చేర్యాల పట్టణాన్ని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అభివృద్ధి చేస్తుంటే ఇక్కడ ఉండే స్థానిక కాంగ్రెస్ నాయకులు తమ వల్లే ఈ పనులు వచ్చాయని ప్రజలను మోసం చేసే తీరుగా వ్యవహరిస్తున్నారన్నారు అలాగే ఏ స్కీం ఎక్కడుందో ఎలా అమలు అవుతుందో ఇక్కడున్న కాంగ్రెస్ నాయకులకు తెలియకపోగా మా వల్లే అభివృద్ధి జరుగుతుందని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఇకనైనా ఇలాంటి అసత్య ప్రచారాలను ప్రక్కన పెట్టి పట్టణంలో జరగబోవు అభివృద్ధి కి తోడ్పడాలని చెప్పుకొచ్చారు. లేకుంటే రానున్న మున్సిపల్ ఎలక్షన్లలో ప్రజలే మీకు తగిన గుణపాఠం చెప్తారన్నారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు చేర్యాల పట్టణ అధ్యక్షులు ముస్త్యాల నాగేశ్వరావు, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు అంకుగారి శ్రీధర్ రెడ్డి, మేడిశెట్టి శ్రీధర్, నిమ్మ రాజి వ్ రెడ్డి, మంగోలు చంటి, యాట యాదగిరి, మంచాల కొండయ్య ఇన్నారెడ్డి, తిరుపతి, తదితర టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీ డాక్టర్ ల పై వేధింపులను మానుకోవాలి



**మన సాక్షి గొంతుక, కొమురవెల్లి (8 జనవరి 2026):** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల సిపిఎం పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి తాడూరి రవీందర్ అధ్యక్షతన జరిగిన మండల కార్యకర్తల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్నటువంటి పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రథమ చికిత్స చేస్తూ పేద ప్రజలకు చిన్న చిన్న జబ్బులకు వైద్యం చేస్తూ జీవనం సాగేస్తున్న పరిస్థితి ఉంది కానీ కొంతమంది నాయకులు ఆర్ఎంపీలపై కక్షలకు పోయి బ్లాక్మెయిల్ చేస్తూ సంతోష్ కుమార్ ఆర్ఎంపీ డాక్టర్లను వేధింపులకు గురి చేస్తున్నారు. హాస్పిటల్ కుకొన్ని గ్రామాలలొ ఏజెంట్లను నియమించుకొని వారి హాస్పిటల్కు రెఫర్ చేయించుకుంటున్నారు. అలా రిఫర్ చేయని ఆర్ఎంపీ డాక్టర్లల పై కక్షగట్టి వేధింపులకు గురి చేస్తున్న అక్షర హాస్పిటల్ డాక్టర్ సంతోష్ కుమార్ పై చర్య చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ఆర్ఎంపీ డాక్టర్లకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు ఇస్తానని వారు అన్నారు. అప్పటి నుండే గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎంపీ డాక్టర్లు ప్రజలకు సేవ చేస్తూ పేద ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. ప్రభుత్వం ఆర్ఎంపీ డాక్టర్లకి శిక్షణ ఇచ్చి వారికి సర్టిఫికెట్లు ఇచ్చి గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలకు ప్రథమ చికిత్స చేసే విధంగా చేసే విధంగా చూడాలని ఆయన అన్నారు. గ్రామాల్లో ఆర్ఎంపి డాక్టర్లపై దాడులు చేయడం కోసం ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ మెడికల్ వింగ్ చైర్మన్ ను అని చెబుతున్న చెబుతున్న డాక్టర్ సంతోష్ కుమార్ పై చ ట్టపరమైన చర్యలు తీసుకోవాలి చేయాలి, తప్పుడు పద్ధతితో మాట్లాడుతూ బ్లాక్ మెయిల్ చేస్తున్న పరిస్థితి కనబడుతున్నది గురువారం రోజు గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ హాస్పిటల్ ప్రభుత్వ డాక్టర్స్ లేని పరిస్థితుల్లో ప్రథమ చికిత్సగా ప్రజలకు సేవ చేస్తున్నా గురువారం రోజు కొమరవెల్లి మండలం అన్ని గ్రామాల్లో ఆర్ఎంపీలు వైద్యం బంద్ చేసి పరిస్థితి గ్రామాల్లో ఉంది ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన మెడికల్ వింగ్ పేరుతో ఆర్ఎంపీ అందరిని ఒక గ్రూపు ద్వారా ఆర్గనైజ్ చేస్తూ నేను చెప్పినట్టు వినండి లేదంటే మీకు ఇబ్బందులు తప్పవు ఏది ఉన్న మీ పరిధిలో వైద్యానికి నా హాస్పిటల్కు పంపించండి అని వార్నింగ్ ఇస్తూ ఉన్న పరిస్థితి ఉన్నది కొమురవెల్లి మండలంలో గ్రామాల్లో పేదలుగా ఉన్న ఆర్ఎంపీ వ్యవస్థను నిర్వీర్యం చేయడానికి ప్రయత్నం చేస్తున్న అక్షర హాస్పిటల్ డాక్టర్ సంతోష్ కుమార్ కొమురవెల్లి చేర్యాల మండలాల్లో ఉన్నటువంటి అన్ని గ్రామాల ప్రజలు విద్యావంతులు మేధావులు ప్రతిదీ పరిశీలిస్తూనే ఉంటారు ఏదైనా ప్రజలకు ఇబ్బంది వచ్చినప్పుడు ఎంతటి వారినైనా గ్రామాల్లో ఉన్నటువంటి ప్రజలు చైతన్యమై ప్రజలకు ఇబ్బంది వచ్చినప్పుడు ప్రజల పక్షాన పార్టీ స్వయంగా పోరాటంలో నిలబడతామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి, అత్తిని శారద, ఎక్స్ డిఎఫ్సిఎస్ డైరెక్టర్ తేలు ఇస్తారీ, బక్కెల్లి బాలకిషన్, సార్ల యాదయ్య, ఆరుట్ల రవీందర్, కర్రోళ్ల ఎల్లయ్య, తాడూరి నరేష్, ఆరుట్ల దయానంద్, తదితరులు పాల్గొన్నారు.



## బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండు రంగారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన బట్టువెంకన్న

**మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్** నియోజకవర్గం హైదరాబాద్ లోని పాండన్న కార్యాలయంలో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండు రంగారెడ్డి ని శాలువాతో సన్మానించిన బట్టువెంకన్న బావి తండా జటావత్ చందు నాయక్ యూత్ తదనంతరం జటావత్ చందు నాయక్ మాట్లాడుతూ పాండన్న చేస్తున్న సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.అలాగే బుసిరెడ్డి ఫౌండేషన్ పేరుతో మీరు ప్రజలకు చేస్తున్న సేవలకు గుర్తింపుగా మీరు రాబోయే కాలంలో ఏ పార్టీ తరపున పోటీ చేసిన మా మద్దతు మీకు తప్పకుండా వుంటుందని చెప్పిన బట్టువెంకన్న బావి తండా యూత్ వీరితో పాటు ఈ కార్యక్రమంలో జటావత్ చందు నాయక్,జటావత్ అశోక్ నాయక్,మెగావత్ జైల్ సింగ్,నేలావత్ సంతోష్ నాయక్,జటావత్ వెంకటేష్ నాయక్,జటావత్ నవీన్ నాయక్,మెగావత్ అశోక్ నాయక్,జటావత్ పాండు నాయక్,జటావత్ శ్రీను నాయక్,జటావత్ రవి నాయక్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ జాతరకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలి



**గోదావరిఖని పట్టణం. మన.సాక్షి గొంతుక** . వృద్ధులు వికలాంగులకు నడవలేని వారి సౌకర్యం ప్రధాన రహదారి నుండి జాతర ప్రాంగంం వరకు ఆటోలు ఏర్పాటు చేయాలిసమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లపై బుధవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) , కమీషనర్ జె.అరుణ శ్రీ అధ్యక్షతన సమన్వయ సమావేశం నిర్వహించారు సందర్బంగా రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ ఎం ఎస్ ఠాగూర్ గారు మాట్లాడుతూ గోదావరిఖని పుష్కర ఘాట్ , గోయిల్ వాడ , అంతర్గాశీ సమ్మక్క సారలమ్మ జాతర కు పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసే అవకాశం ఉన్నందున తదనుగుణంగా ఏర్పాలు చేయాలని అన్నారు. గోదావరిఖని పుష్కర ఘాట్ వద్ద శాశ్వత ప్రాతిపాదికన చేస్తున్న ఏర్పాట్లు పూర్తి కావచ్చాయని అన్నారు. తొక్కిసలాటలు , తోపులాటల వంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రణాళికా బద్దంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. జాతర జరిగే నాలుగు రోజులు అన్ని విభాగాల అధికారులు ప్రాంగణంలోనే ఉండి పనులు పర్యవేక్షిశీచాలని అన్నారు. భక్తుల క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా జరిగేలా ఎన్ పి డి సి ఎల్ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి నిరంతర సేవలు అందించాలని పోలీస్ అధికారులను కోరారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఎన్ , సుప్రియ, ఎ సి పి. ఎం. రమేష్ , ఆర్ డి ఓ గంగయ్య , నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ , ఎస్ ఇ . గురువీర , ఇ ఇ . రామన్ , ఎన్ పి డి సి ఎల్ డి ఇ ప్రభాకర్ , ఎ డి ఇ వెంకటేశ్వర్లు , , సమ్మక్క సారలమ్మ జాతర ఇ ఓ కాంతా రెడ్డి , జాతర కమిటీ చైర్మన్ శ్రీనివాస రెడ్డి , సి ఐ లు ప్రసాద రావు , ఇంద్రసేన రెడ్డి , అంతర్గాశీ , పాల కుర్తి ఎం పి డి ఓ లు , ఎం ఆర్ ఓ లు , సింగరేణి , ఎన్ టి పి సి , ఆర్ ఎఫ్ సి ఎల్ , హౌసింగ్ , పబ్లిక్ హెల్త్ తదితర విభాగాల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం 47 వేల కోట్ల బకాయిలను వెంటనే సింగరేణి కి చెల్లించాలి.




**గోదావరిఖని .పట్టణం. మన.సాక్షి. గొంతుక .**సింగరేణి కి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన 47 వేల కోట్ల రూపాయల బకాయిలు వెంటనే ఇవ్వాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు డిమాండ్ చేశారు. గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన ప్రెస్ మీట్ లో వారు పాల్గొని మాట్లాడుతూ సింగరేణి కి చెందిన బొగ్గు మరియు విద్యుత్ ను రాష్ట్ర ప్రభుత్వం కు చెందిన విద్యుత్ సంస్థలు వాడుకొని 47 వేల కోట్ల రూపాయలు బకాయిలు పడ్డారని, వాటిని ఇంత వరకు సింగరేణి కి చెల్లించకపోవడంతో సంస్థ ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా తయారైందిని వారు తెలిపారు. దీనివల్ల సంస్థ లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఆగిపోయాయని, ముఖ్యంగా కార్మికుల కు ప్రతి నెలా వేతనాలు చెల్లింపులకు సంస్థ బ్యాంకు నుండి అప్పులు చేసి ఇవ్వడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. సంస్థ లో యంత్రాలు పాత బడి మూలకు పడుతున్నాయని, డబ్బులు లేక కొత్త మిషనరీ కొనుగోలు చేయడం లేదని, దీని వల్ల పాత యంత్రాలతో బొగ్గు ఉత్పత్తి చేయడం వల్ల అనేక ప్రమాదాలు జరిగి కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. సంస్థ కు కొత్త గనులు వస్తేనే మనుగడ కొనసాగుతుందని, లేకుంటే సంస్థ భవిష్యత్తులో కొనసాగడం కష్టమని, కొత్త గనులు ప్రైవేటు కు ఇవ్వకుండా సింగరేణి కి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం సంస్థ కు శాశ్వత మైన సి అండ్ ఎండి ని మరియు డైరెక్టర్ ఫైనాన్స్ ను నియమించక పోవడం వల్ల గుర్తింపు సంఘం ఏఐటియుసి తో యాజమాన్యం అంగీకరించిన డిమాండ్ లపై అమలు కోసం సర్క్యులర్ జారీ కాకా కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదని వారు పేర్కొన్నారు. సంస్థ కు శాశ్వతమైన సి అండ్ ఎండి ని, డైరెక్టర్ ఫైనాన్స్ ను నియమించి సమస్యల ను పరిష్కరించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా మారుపేర్లు, విజిలెన్స్ కేసుల సమస్య, మెడికల్ బోర్డు ను నిర్వహించక పోవడం, సొంత ఇంటి పథకం అమలు, పెర్క్స్ పై ఇన్ కం టాక్స్ యాజమాన్యం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని వివిధ సమస్యల ను పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కి వినతి పత్రం ఇచ్చి నెలలు గడిచినా ఇంత వరకు పరిష్కారం చూపకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని వారు ఆరోపించారుసింగరేణి లో కార్మికుల సంక్షేమం కోసం, వారి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడేది ఏఐటియుసి మాత్రమేనని వారు పేర్కొన్నారు.ఇంకా ఈ సమావేశంలో అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య,ఉప ప్రధాన కార్యదర్శులుకే.సారయ్య, కందికట్ల వీరభద్రయ్య, మడ్డి ఎల్లా గౌడ్, ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, నాయకులు సంకె అశోక్, సిర్ర మల్లికార్జున్, ఎం.ఎ.గౌస్, ఆజీం పాషా, పర్లపెల్లి రామస్వామి, ఏ.వి.ఎస్ ప్రకాశ్, పెద్దెల్లి శంకర్, నంది నరేష్, మడ్డి కిరణ్, జనగామ జగదీశ్వర్, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## రాయికల్ మండల దూప దీప నైవేద్య అర్చక అధ్యక్షునీగా ఏకగ్రీవంగా ఎన్నికైన వెంకటకృష్ణ



**మన సాక్షి రాయికల్ ప్రతినిధి/ రమాపతి రావు**జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్‌లోని లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో రాయికల్ మండల దూపదీప నైవేద్య అర్చక సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి జగిత్యాల జిల్లా అధ్యక్షులు నాగరాజు మహీంద్రా చారి, ప్రధాన కార్యదర్శి అల్వాలా ఆత్మరాం, సహాయ కార్యదర్శి దేశ్ ముఖ్ ఫణిందర్ శర్మ, ప్రచార కార్యదర్శి బ్రహ్మనగారి శంకర్ శర్మ హాజరయ్యారు. సమావేశంలో కాకుస్తం వెంకట కృష్ణను రాయికల్ మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు నాయకులు ప్రకటించారు.కార్యక్రమంలో అర్చకులు తిరునహరి శేఖర్, జక్కాపురం శ్రీనివాస్, గట్టు శ్రీనివాస్,కోటగిరి శ్రీనివాస్,తిరుణగరి శ్రీకాంత్,సాయికుమార్, ప్రదీప్, రమణ తదితరులు పాల్గొన్నారు

# సంక్రాంతి వేల చైనా మాంజా పై పోలీసుల ఉక్కు పాదం...



**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ జనవరి 8 హైదరాబాద్** సంక్రాంతి పండుగ సందర్భంగా చైనా మాంజా పై హైదరాబాద్ పోలీసులు ఉక్కు పాదం మోపారు. 1.24 కోట్ల అక్రమ నిల్వలు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.142 మందిని అరెస్టు చేశారు. సంక్రాంతి పండుగ వేళ ఆకాశంలో పతంగుల సందడి భాగ్యనగరంలో మొదలవుతుంది అయితే ఈ సందడి వేల ప్రాణాంతకమైన చైనా మాంజా పై పోలీసులు యుద్ధం ప్రకటించారు. నగరవ్యాప్తంగా నిర్వహించిన భారీ స్పెషల్ ఆపరేషన్ల లో సుమారు 1.24 కోట్ల రూపాయల విలువైన నిషేధిత చైనా మాంజాను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పక్షులు, జంతువులతో పాటు మనుషుల ప్రాణాలకు కూడా ఈ దారం తీవ్ర ముప్పుగా మారుతున్న వేళ హైదరాబాద్ పోలీసులు ఈ ప్రత్యేక దాడులు చేపట్టారు. విశ్వసినీయ సమాచారం మేరకు నగరంలోని పలు గోదాములు నిల్వ కేంద్రాలపై పోలీసులు మెరుపు దాడులు చేశారు. భారీ మొత్తంలో ఈ మృత్యు పాషాన్ని పట్టుకున్నారు. ఈ ఆపరేషన్ల లో భాగంగా ఇప్పటివరకు మొత్తం 103 కేసులు నమోదు కాగా 142 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దాడుల్లో భాగంగా మొత్తం 5.226 మాంజా బాబిన్లను సీజ్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ భారీ ఆపరేషన్ లో హైదరాబాద్ సిటీ టాస్క్ ఫోర్స్ కీలకపాత్ర పోషించింది.కేవలం టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో 67 కేసులు నమోదు కాక 87 మందిని అరెస్టు చేసి 6.78 లక్షల విలువైన మాంజాను సీజ్ చేశారు. ఈ సందర్భంగా సిపి సజ్జనార్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అనేది ఆనందంగా జరుపుకోవాలని అయితే ఈ వేడుక మరొకరి ప్రాణానికి ముప్పుగా పరినమించకూడదని ఆయన వ్యాఖ్యానించారు. పర్యావరణానికి జీవరాశికి హాని కలిగించే ఈ సింథటిక్ దారంపై ప్రభుత్వం ఇప్పటికే సంపూర్ణ నిషేధం విధించినట్లు ఆయన గుర్తు చేశారు. నిషేధాజ్ఞలు అమలులో ఉన్నప్పటికీ కొందరు వ్యాపారులు రహస్యంగా ఈ మాంజాను విక్రయించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరైనా చైనా మాంజా ని విక్రయించిన అక్రమంగా రవాణా చేసిన లేదా గోదాముల్లో నిలువచేసిన ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమించే వారిపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేస్తామని ఆయన గట్టిగా వార్నింగ్ ఇచ్చారు. ఎన్ని ఆంక్షలు పెడుతున్నా సరే చైనా మాంజ వినియోగం ఆగకపోవడంతో పోలీసులు మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. చైనా మాంజా తయారీలో ప్లాస్టిక్ గాజు పెంకులు మెటాలిక్ సింథటిక్ కోటింగ్ ఉపయోగిస్తారని ఈ లోహపు పూత వల్ల పతంగులు ఎగురవేసే సమయంలో విద్యుత్ తీగల కు దారం తగిలితే పిల్లలకు విద్యుత్ షాక్ కొట్టే ప్రమాదం ఉందని సజ్జనార్ ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే తల్లిదండ్రులు బాధ్యతగా పిల్లలకు ప్రమాదకరమైన చైనా మాంజా కు బదులుగా మన సాంప్రదాయ నూలు దారాలని అందించాలని ఆయన సూచించారు. ఈ అక్రమ విక్రయాలు అరికట్టడంలో ప్రజలు కూడా తమ వంతు సహకారం అందించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.ఎక్కడైనా చైనా మాంజా అమ్మకాలు జరుగుతున్నట్లయితే వెంటనే 100 లేదా 9490 616555 నంబర్ కు సమాచారం అందించాలని సిపి సజ్జనార్ కోరారు.



## నిరుద్యోగులకు వెంటనే ఓసీపీ5లో ఉపాధి కల్పించాలి

**గోదావరిఖని పట్టణం. మన.సాక్షి. గొంతుక .** సింగరేణి ప్రభావితమైన ముస్త్యాల గ్రామానికి దగ్గరలో ఉన్న పీసీ పటేల్ కంపెనీలో నిరుద్యోగులకు వెంటనే ఉపాధి కల్పించాలని పి.సి పటేల్ కంపెనీ యాజమాన్యంకు వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఓసీపీ5 ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన ఎంతోమంది నిరుద్యోగులకు వెంటనే ఉపాధి కల్పించాలని ఆయనే డిమాండ్ చేశారు. వెంటనే పీసీ పటేల్ కంపెనీ యాజమాన్యం గౌరీ భాయ్, పెద్దపెల్లి రవిలు స్పందించి త్వరలోనే వారికి ఉపాధి కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాసినేని వినోద వార్డు సభ్యులు నీలం శ్రీనివాస్, గోసిక విజయ్, సుందిళ్ల శారద, దేగ సందీప్, గోశిక రాజనర్సు, సుందిల్ల కనకతార, గుమ్మడి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ గ్రామంగా చేయడమే నా లక్ష్యం దేవేందర్ నాయక్



**( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 08:)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని గంగారం గ్రామ సర్పంచ్ మనవత్ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ.. గ్రామంలోఉన్న సమస్యలు స్వయంగా దగ్గరుండి పరిశీలిస్తూ.. .. ఉన్న పిచ్చి మొక్కలు దాదాపు రెండు సంవత్సరాలుగా అలాగే ఉండడంతో దగ్గరుండి క్లీన్ చేయించడం జరిగింది అలాగే డ్రైనేజీలు ఎన్నో రోజుల నుంచి నిండిపోయినటువంటి డ్రైనేజీలను గ్రామంలో ఉన్న డ్రైనేజీలన్నీ క్లీన్ చేయడం జరిగిందని తెలియజేస్తూ గ్రామ ప్రజలు నాపై నమ్మకం తో ఓట్లు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ గ్రామ ప్రజలందరికీ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేశారు గ్రామంలో ముఖ్యంగా డ్రైనేజ్ వాటర్ లైట్లు మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తానని అన్నారు గ్రామ ప్రజలకు ప్రధాన సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా పని చేస్తానని తెలియజేశారు గ్రామంలో చెత్తాచెదారం లేకుండా క్లీన్ అండ్ గ్రీన్ గా చేస్తానని తెలియజేశారు గ్రామాన్ని ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడమే నిరంతరం కృషి చేస్తానని గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ తెలియజేశారు కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ సిబ్బంది మరియు ఎం రవి, ఎం మోహన్, కే రాజు, కే దేవ, పంచాయతీ కార్యదర్శి నవీన్ యాదవ్ తదితరులు యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

# తెలంగాణ ఉద్యమకారుల సమస్యలపై ప్రత్యేక దృష్టి పాండురంగారెడ్డి



**( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 08:)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో పాండురంగారెడ్డి మాట్లాడుతూ...కమిటీ సభ్యుడిగా ఉద్యమ నాయకుడు తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డికి సారథిగా బాధ్యతలు అప్పగించిన వ్యవస్థాపక అధ్యక్షురాలు కవితమ్మ భవిష్యత్ మ్యానిఫెస్టోకు పునాది తెలంగాణ జాగృతి నూతన ప్రాంతీయ రాజకీయ పార్టీగా రూపు దిద్దుకునే దిశగా కీలక అడుగులు వేస్తోంది. పార్టీ ఏర్పాటు నేపథ్యంలో ప్రజల సమస్యలను లోతుగా అధ్యయనం చేసేందుకు తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితమ్మ సుమారు 30 అంశాలతో కూడిన అధ్య యన కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల సమస్యలపై అధ్యయనం చేయడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కమిటీలో ఉద్యమ నాయకుడు తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి సభ్యుడిగా, సారథిగా ఎంపిక చేశారు. తెలంగాణలో ఉన్న వేలాదిమంది ఉద్యమ కారులు ఎదుర్కొంటున్న సమస్యలను సమగ్రంగా అధ్యయనం చేయడం ఈ కమిటీ ప్రధాన లక్ష్యంగా ఉండనుంది. తెలంగాణ రాష్ట్ర సాధనలో అలుపెరుగని పోరాటం చేసిన ఉద్యమకారుల సంక్షేమం, వారి కుటుంబాల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ జాగృతి సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా నేడు ప్రత్యేకంగా ఉద్యమకారుల సంక్షేమ అధ్యయన కమిటీ“ ని ఏర్పాటు చేసినట్లు తెలంగాణ జాగృతి ఒక ప్రకటనలో తెలిపింది.కప్పాటి పాండురంగారెడ్డి నేతృత్వంలో ఈ కమిటీతెలంగాణ ఉద్యమకారులు ఎదురుకొంటున్న సమస్యలు ప్రభుత్వ హామీలు వారి స్థితి గతులు, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత కూడా నెరవేరని న్యాయ బద్ధమైన అంశాలపై విస్తృతంగా అధ్యయనం చేయనుంది.ఉద్యమకారుల సంక్షేమానికి తెలంగాణ జాగృతి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, ఈ కమిటీ ద్వారా వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కప్పాటి పాండురంగారెడ్డి తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు



# కార్యకర్తల సమావేశంలో జుక్కల్ ఎమ్మెల్యే

**మన సాక్షి గొంతుక కామారెడ్డి జిల్లా** జుక్కల్ నియోజకవర్గం కేంద్రంలో జనవరి 08పిట్లం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు..ఈ సందర్భంగా పిట్లం మండలానికి చెందిన గ్రామాల సర్పంచులు తమ తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు..గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడీ భవనాలు, విద్యుత్ సబ్‌స్టేషన్లు, విద్యుత్ స్తంభాలు, త్రాగునీటి సౌకర్యం, రహదారులు, కాంపౌండ్ వాల్స్, పాఠశాల భవనాలు, డ్రైనేజీ వ్యవస్థ వంటి మౌలిక వసతులను కల్పించాలని సర్పంచులు కోరారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మాట్లాడుతూ..గ్రామాల్లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు తాను పూర్తిస్థాయిలో కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా సర్పంచులు చొరవ చూపాలని చెప్పారు..అలాగే సర్పంచులు అందరూ ప్రజల సేవలో భాగస్వాములై, గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే గారు సూచించారు..



# చేప పిల్లలను విడుదల చేసిన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

**మన సాక్షి గొంతుక కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం కేంద్రంలో జనవరి 08**నిజాంసాగర్ మండలం పెద్ద ఆరేపల్లి గ్రామంలోని రిజర్వాయర్ వద్ద 100 % సబ్సిడీపై ఉచిత చేప పిల్లల విడుదల కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.. చేపల పెంపకం ద్వారా ఉపాధి అవకాశాలు పెంపొందించడంతో పాటు మత్స్యకారుల ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.మత్స్యకారుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఫిషరీస్ యూనివర్సిటీ ఏర్పాటు చేసే దిశగా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు..చేపల పెంపకం యూనిట్లను ఏర్పాటు చేసి, నియంత్రిత వాతావరణంలో చేపలను పెంచి వాణిజ్య అవసరాల కోసం ఉత్పత్తి చేసే విధంగా ప్రణాళికలు అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే గారు తెలిపారు.నిజాంసాగర్ రిజర్వాయర్‌లో మొత్తం 48.18 లక్షల చేప పిల్లలను విడుదల చేసినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారులు, స్థానిక మండల నాయకులు, సర్పంచ్ లు, తదితరులు పాల్గొన్నారు..

## మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం డివిజన్

# బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్



( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 08:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ మహిళా జనరల్ సెక్రెటరీ అనురాధ మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు& టిపిసిసి మెంబర్ లిదేప భాస్కర్ రెడ్డి సమక్షంలో చిలుక ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి దేప భాస్కర్ రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఇస్తున్న పారదర్శకమైన మరియు పేదల పక్షపాతి పాలనను ప్రజలు హర్షిస్తున్నారు. రానున్న గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల నేపథ్యంలో డివిజన్‌లోని బిఆర్ఎస్, బిజెపి నాయకులు వరుసగా పార్టీలో చేరుతుండటంశుభపరిణామం.మహేశ్వరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే మా లక్ష్యం“ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూన్న గణేష్ నేత ఏఎంసీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు ఆలయ కమిటీ చైర్మన్లు సురేష్,తలాటి రమేష్ నేత యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు ముప్పిడి లింగస్వామి గౌడ్ జ్ఞానేశ్వర్ యాదవ్,యాదవ్, పెద్దవూర సైదులు, భూపాల్ రెడ్డి, సంతోష్రేణుక,స్వరూప, మాధవి, కవిత, ప్రమీల, రమాదేవి, లక్ష్మీ బాయిలి తదితరులు పాల్గొన్నారు

# మధ్యహ్న భోజన కార్మికుల కు 15000 వేలా గౌరవ వేతనం రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలి



**గోదావరిఖని పట్టణం. మన సాక్షి. గొంతుక.** గోదావరిఖని కార్పొరేషన్ ఏరియా ఏఐటీయూసీ రామగుండం నగర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు అబ్దుల్ కరీం, శనిగరపు చంద్ర శేఖర్ డిమాండ్‌పభుత్వమే నిత్యవసర వస్తువులు,గ్యాస్,కోడిగుడ్లు సప్లై చేయాలిఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) రామగుండం నగర సమితి ఆధ్వర్యం లో స్థానిక మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ ,ఎం ఈ ఓ జింక మల్లేష్ కలిసి రామగుండం మండలం లోని ప్రభుత పాఠశాలలో మధ్యహ్న బోజన వంట కార్మికులు గా పని చేస్తున్నా కార్మికులా సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐటీయూసీ రామగుండం నగర అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు అబ్దుల్ కరీం,శనిగరపు చంద్ర శేఖర్ మాట్లాడుతూ కార్మికులకు ప్రతి నెలా 15000 వేలా రూపాయల గౌరవ వేతనం రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని వారు రేవంత్ రెడ్డి సర్కార్ ను డిమాండ్ చేశారు. కార్మికులు ప్రభుత్వానికి అప్పులు తెచ్చి పెట్టుబడులు పెడుతున్నారని కనీసం అబిల్లు లు కూడా చెల్లించకుంటే కార్మికులా పరిస్థితి ఏంటిదని ఎలా కుటుంబాలతో బ్రతుకుతారని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.కనీసం కోడిగుడ్లకు పెట్టినా బిల్లు లు కూడా కొన్ని నెలలుగా చెల్లించకుంటే కార్మికులకు దిక్కెవరని వెంటనే రాష్ట్ర రేవంత్ సర్కార్ అధికారంలోకి రాక ముందు ఎన్నికలల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.తక్షణమే అందరికి గ్యాస్ మంజూరి చేయాలికార్మికులు వంట చేస్తున్న సమయంలో గాయాల పాలు కావడం చాలామంది కార్మికులు హాస్పిటల్ పాలు అయి ఆర్థికంగా నష్టాల పాలు కావడం కొందరి కార్మికులు వారి ప్రాణాలు కోల్పోయే పరిస్థితికి వచ్చారని ఇంత జరిగిన కార్మికుల సేవను ప్రభుత్వం గుర్తించక పోవడం చాలా బాధాకరం వారు అన్నారు. కాబట్టి కార్మికులందరికీ గ్రూప్ ఇన్సూరెన్స్ చేయించాలని లేదంటే దశల వారి ఉద్యమాలతో పాటు సమ్మె చేసే అవకాశం కల్పించవద్దని ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటీయూసీ రామగుండం నగర సమితి అధ్యక్ష ప్రధానకార్యదర్శులు అబ్దుల్ కరీం శనిగరపు చంద్ర శేఖర్ లు అధికారులను రేవంత్ రెడ్డి సర్కార్ ను కోరారు.ఇంకా ఈ కార్యక్రమం లొ శనిగరపు మతినా మూర్సాలిన్,లక్ష్మి, తిరుమల,ఉషాకోయిలా రసాజ్ఞా, పద్మ, తదితరులు పాలుగోన్నారు.

# జనవరి 18న చలో ఖమ్మం దత్తు నాయక్



( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 08:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో దత్తు నాయక్ సీపీఐ పార్టీ 100 సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గంలో ప్రచార జాత లో పాల్గొని జయప్రదం చేయండి బీ దత్తు నాయక్ మహేశ్వరం నియోజకవర్గ కార్యదర్శి భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల శతజయంతి ఉత్సవాల సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గంలో జనవరి 9వ తేదీ నుంచి 12వ తేదీ వరకు మహేశ్వరం కందుకూర్ బాలాపూర్ మండలాలలో 79 గ్రామా, పట్టణలలో ప్రచార జాతను నిర్వహిస్తున్నాము ఈ జాత జనవరి 9వ తారీకు ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుంది ఈ జాత ప్రారంభానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరవుతున్నారు. అని సిపిఐ మహేశ్వరం నియోజకవర్గ కార్యదర్శి బి దత్తు నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా బీ దత్తు నాయక్ మాట్లాడుతూ భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి 100 వసంతాలు పూర్తి అవుతున్న సందర్భంగా ఖమ్మం పట్టణంలో జనవరి 18న భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. భారతదేశంలో సిపిఐ ఏర్పడిన తర్వాత రాజరిక వ్యవస్థలకు వ్యతిరేకంగా భూస్వామ్య పెత్తందారి విధానాలకు వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీది అని ఆయన అన్నారు.




## రోడ్ భద్రత వారోత్సవాల సందర్భంగా శ్రీనిధి కాలేజ్‌లో

# అవగాహన సదస్సు

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్మధిర పట్టణంలోని శ్రీనిధి డిగ్రీ కాలేజ్ లో రోడ్ భద్రత వారోత్సవాల సందర్భంగా ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మధిర కోర్ట్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి దీప్తి వేముల ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల వల్ల అనేక మంది అమూల్యమైన ప్రాణాలు కోల్పోతున్నారని,ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు.హెల్మెట్,సీటు బెల్ట్ వినియోగం,మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామీణ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ మధు మాట్లాడుతూ,యువత ట్రాఫిక్ రూల్స్ పాటించడంలో ముందుండాలని,వేగ నియంత్రణ చాలా ముఖ్యమని తెలిపారు.అలాగే అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ జన్ను భద్రయ్య మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన చట్టపరమైన అంశాలను వివరించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు,న్యాయవాదులు మరియు ఇతర ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# చిన్న జీయర్ స్వామిని కలిసిన కోళ్లపడకల్ సర్పంచ్ చేపంగి ప్రవీణ్

**( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 08:)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని కోళ్ల పడకల్ గ్రామ సర్పంచ్ చేపంగి ప్రవీణ్ మాట్లాడుతూ.. శ్రీశ్రీశ్రీ శ్రీ త్రీదండ. చిన్న జీయర్ స్వామిని ముచ్చింతల్ ఆశ్రమంలో పరమ పూజలు స్వామి వారిని గ్రామ నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని తెలియజేశారు ఈ సందర్భంగా ముందుగా చిన్న జీయర్ స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నానని తెలియజేస్తూ అనంతరం గ్రామంలోని ఉన్న అన్ని పురాతన చరిత్ర కలిగిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ పురోభివృద్ధి, ధూప దీప నైవేద్యాలు మరియు ఆలయం గురించి మరియు 20 తారీకు జనవరి 20 26న జరిగే రత సప్తమికి రావాలని స్వామివారిని ఆహ్వానించడం జరిగింది అనంతరం గ్రామ ప్రజల సంక్షేమం కోసం ఆలయ అభివృద్ధి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్వామివారి దివ్య మార్గదర్శ నాన్ని కోరడం జరిగిందని తెలియజేశారు అతి త్వరలో మళ్లీ స్వామి వారిని కలిసి గ్రామంలో ఉన్న వివిధ దేవాలయాలను చిన్న జీయర్ స్వామి దృష్టికి తీసుకెళ్లి గుడిలో నిర్మాణం కోసం కృషి చేస్తాం అని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో నాయకులు యువకులు, మహిళలు కూడా సహకరించాలని గ్రామ ప్రజలందరినీ విజ్ఞప్తి చేయడం జరిగింది

## గజ్జల శశికుమార్ స్మారకర్థం
# క్రికెట్ టోర్నమెంట్




**మన సాక్షి గొంతుక న్యూస్ రామకృష్ణాపూర్ :** రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన గజ్జల శశి కుమార్ స్మారకార్థం ఈనెల 04 - 01 - 2026 నుండి క్రికెట్ టోర్నమెంట్ ఎంపిక ప్రారంభం అయిందని వారి మిత్ర బృందం తెలియజేశారు ఈ యొక్క టోర్నమెంట్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలకు సంబంధించిన వారినందరినీ ఆహ్వానిస్తున్నట్టు వారు పేర్కొన్నారు ఈ యొక్క టోర్నమెంట్లో పాల్గొనేవారు తేదీ 09-01- 2026 వరకు నమోదు చేసుకోవాలని వారు కోరారు 11 -01- 2026 నాడు టోర్నమెంట్ స్టార్ట్ అవుతుందని వారు తెలిపారు మొదటి బహుమతిగా 50,000 రూపాయలు రెండవ బహుమతిగా 25000 రూపాయలుగా నిర్ణయించారు ఈ యొక్క టోర్నమెంట్లో పాల్గొనేవారు 1000 రూపాయలు రుసుము ముందుగా చెల్లించాలని వారు అన్నారు ఈ యొక్క మ్యాచ్లో పాల్గొనేవారు ఏ మండలానికి సంబంధించిన వారు ఆ మండలానికి ఆడాలని వారు సూచించారు



# మధిరలో సీఎం కప్ టార్చ్ ర్యాలీకి ఘన స్వాగతం

**మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్**
రాష్ట్రవ్యాప్తంగా జరగబోయే సీఎం కప్ – సెకండ్ ఎడిషన్ స్పోర్ట్స్ టోర్నమెంట్‌కు సంబంధించి టార్చ్ ర్యాలీకి మధిరలో ఘన స్వాగతం లభించింది. ఈ టార్చ్ ర్యాలీ ఉదయం ఎర్రుపాలెం నుంచి ప్రారంభమై మధిర పట్టణం మీదుగా ఖమ్మం వైపు కొనసాగింది. మధిరలో నిర్వహించిన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో క్రీడాకారులు, పాఠశాల విద్యార్థులు, పీఈటీలు మరియు స్థానిక ప్రజలు పాల్గొని ర్యాలీని విజయవంతంగా నిర్వహించారు. జిల్లా యువజన క్రీడ అధికారి టి సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ర్యాలీ సాగింది. ఈ కార్యక్రమానికి మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, టౌన్ సీఐ రమేష్, ఎమ్మార్వో రాంబాబు, ఎం. డి. ఓ వెంకటేశ్వర్లు, మండల విద్యా శాఖ అధికారి వై ప్రభాకర్, బెజవాడ రవి ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా నెంబర్ కే క్రిస్టఫర్ తదితరులు హాజరై ర్యాలీని ముందుకు నడిపించారు. అలాగే మధిర మినీ స్టేడియం ఇన్‌చార్జ్ కం అడ్మినిస్ట్రేటర్ వై. చిన్ని, కబడ్డీ కోచ్ ప్రవీణ్ కుమార్, షటిల్ కోచ్ సునీల్, మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల పీడీ మరియు పీఈటీ, చైతన్య, వేణు, సునీల్, నరసింహారావు, అపర్ణ లు మరియు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాల్గొని క్రీడా స్ఫూర్తిని ప్రతిబింబించారు.

## గ్రామాభివృద్ధికి సహకారం
# అందించండి



**కేశంపేట, జనవరి 8 (మన సాక్షి గొంతుక ప్రతినిధి):** తమ గ్రామాభివృద్ధికి ఎంపీ నిధులు కేటాయించాలని కేశంపేట మండలం లింగంధన గ్రామ సర్పంచ్ నాగిళ్ల వెంకట్... మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణను కోరారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎంపీ కార్యాలయంలో ఆమెను కలిశారు. ఈ సందర్భంగా గ్రామానికి మూడు సీసీ రోడ్లు, మూడు హైమాస్ట్ లైట్లు కేటాయించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ సర్పంచ్ నాగిళ్ల వెంకట్‌ను శాలువాతో సత్కరించారు. గ్రామాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంతో లింగంధన గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు త్వరగా జరిగే అవకాశం ఉందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# లేబర్ అడ్డాల వద్ద ఇందిరమ్మ క్యాంటీన్ ఏర్పాటు చేయాలి



**శంషాబాద్, జనవరి 8:(మన సాక్షి గొంతుక)** శంషాబాద్ పట్టణ కేంద్రంలోని లేబర్ అడ్డాల వద్ద వలస కార్మికుల ఆహార భద్రత కోసం ఇందిరమ్మ క్యాంటీన్ ఏర్పాటు చేయాలని సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు డిప్యూటీ కమిషనర్ సుమన్ రావును కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయనకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి, రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి, శంషాబాద్ మండల ఏఐటీయూసీ అధ్యక్షుడు అన్నెపు ప్రభు, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి జటావత్ నరేష్ నాయక్ పాల్గొన్నారు. వినతిపత్రంలో వారు పేర్కొన్న వివరాల ప్రకారం, రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వలసగా వచ్చిన కార్మికులు శంషాబాద్ లేబర్ అడ్డాల వద్ద కూలీ పనుల కోసం రోజూ ఎదురుచూస్తున్నారు. అయితే చాలాసార్లు పనులు దొరకక తీవ్ర ఆహార ఇబ్బందులు ఎదుర్కొంటూ, ఒక పూట తిని మరో పూట తినక జీవనం సాగిస్తున్నారు. లేబర్ అడ్డాల దగ్గర ఇందిరమ్మ క్యాంటీన్ ఏర్పాటు చేస్తే ఉదయం టిఫిన్‌తో పాటు మధ్యాహ్నం రూ. 5ల భోజనం అందించవచ్చని, పనులు లేని రోజుల్లోనైనా కార్మికులు ఉపవాసం లేకుండా జీవితం సాగించగలుగుతారని నాయకులు తెలిపారు. వలస కార్మికుల ఆహార భద్రత దృష్ట్యా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు అనితతో పాటు ఇతర నాయకులు పాల్గొన్నారు. కార్మికుల ఆకలి సమస్యకు పరిష్కారంగా ఇందిరమ్మ క్యాంటీన్ అవసరమని నాయకులు పునరుద్ఘాటించారు.



# ప్రతి పల్లెలో విద్యుత్ సరఫరా మెరుగ్గా ఉండాలని ప్రజా బాట

**మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:** మండలంలోని శామీర్ పేట గ్రామంలో ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా విద్యుత్ అధికారులచే స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ మరియు గ్రామ సర్పంచ్ గానిపాక వనిత మహేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో విద్యుత్ సరఫరా లో ఇబ్బందులు ఉన్న, గ్రామం లో పాత కరెంట్ పోల్లు తొలగించి, వాటి స్థానం లో కొత్త పోల్లు అవసరం ఉందా అని ప్రతి వార్డు లలో ఇంకా ఎక్కడైనా విద్యుత్ సరఫరా గురించి క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యల గురించి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమం నిర్వహించి అన్ని సమస్యలు తొందర్లో పూర్తి చేయాలని నాయకులు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ ఏఇ కనకయ్య, ఉప సర్పంచ్ అల్లం నరేందర్, వార్డు సభ్యులు చింత రాజు, గద్ద నవీన్, జిట్టా పద్మ శ్రీనివాస్, మేకల స్వర్ణ లత నటరాజ్, నాయకులు బాల్నే సుధాకర్, తాండ్ర ప్రవీణ్, పత్తి నరేందర్, మండ్ర కుమార్, రాజు, కారోబర్ పాషా, మరియు విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనగామ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులుగా
# పిట్టల సతీష్ నియామకం



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:** రాష్ట్ర ఓబీసీ సెల్ చైర్మన్ మరియు బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ ఆదేశాల మేరకు జనగామ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులుగా పిట్టల సతీష్ ను నియమించారు. జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు లకవత్ ధన్వంతి లక్ష్మీనారాయణ మరియు జనగామ జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు లోకుంట్ల ప్రవీణ్ పిట్టల సతీష్ కు జనగామ పట్టణ మున్సిపల్ ఓబీసీ సెల్ చైర్మన్ గా నియామక పత్రాన్ని అందించారు. అనంతరం జనగామ పట్టణ మున్సిపల్ ఓబీసీ సెల్ అధ్యక్షులు పిట్టల సతీష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కి నేను చేస్తున్న సేవలను గుర్తించి నాకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు మరియు బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ కి, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు లకవత్ ధన్వంతి కి, జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కి, రాష్ట్ర బీసీ కమిషన్ మెంబర్ బాలలక్ష్మి కి, రాష్ట్ర యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి కి, టిపిసిసి సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ కి పిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి కి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ లు ఎర్రమల్ల సుధాకర్ కి, వేమళ్ల సత్యనారాయణ రెడ్డి కి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కంచ రాములు కి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉడుత రవియాదవ్ కి జనగామ జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు లోకుంట్ల ప్రవీణ్ కి, జనగామ పట్టణ అధ్యక్షులు బుచ్చిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు ప్రతిఒక్కరికి పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బిసి సెల్ అధ్యక్ష పదవిగా భావించకుండా బాధ్యతగా భావించి కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పని చేస్తాను అని తెలిపారు. రానున్న రోజుల్లో జనగామ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నా వంతుగా కృషి చేస్తాను అని సతీష్ తెలిపారు.



# అర్హులైన వారికి ఇందిరమ్మ చీరల పంపిణి

**చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు జనవరి 08**
మెదక్ జిల్లా చేగుంట. మండల్ ఇబ్రహీంపూర్ గ్రామంలో మహిళా లకు ఇందిరమ్మ చీరల పంపిణి చేసిన గ్రామ సర్పంచ్ జ్యోతి రాంరెడ్డి ఉపసర్పంచ్ చౌదరి శ్రీనివాస్ మహిళాలకు రాష్ట్ర ప్రభుత్వం చీరలుఇవ్వడం సంతోషకారం పేద మహిళాలకు గొప్ప వరం ప్రభుత్వం పంపిణి ప్రక్రియ ఇబ్రహీంపూర్ గ్రామంలో ఇంకా చీరలు అందరికి అందచేయడం జరుగుతుంది ఈ కార్యక్రంలో ఐకేపీ సి ఏ ప్రభాకర్ సి ఏ నవీన్ మహిళా అధ్యక్షులు మహిళా లు తదితరులు పాల్గొన్నారు

# ట్రాఫిక్ నియమాలపై విద్యార్థుల్లో అవగాహన సదస్సు...!



**గోదావరిఖని పట్టణం. మన సాక్షి గొంతుక** .గోదావరిఖని కార్పొరేషన్ ఏరియా రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా "అరైవ్ –అలైవ్" కార్యక్రమం లో భాగంగా భవిష్యత్తు లో రోడ్డు ప్రమాద రహిత సమాజం, ప్రమాదాలలో మరణాలు నియంత్రణ లక్ష్యంతో మండల న్యాయసేవాధికార సంస్థ, గోదావరిఖని ట్రాఫిక్ పోలీస్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు రహదారి భద్రత, న్యాయ పరమైన అంశాలు, ట్రాఫిక్ నియమాలపై అడిషనల్ డిస్ట్రిక్ట్ కోర్ట్ ఆవరణలో అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం కి అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి డాక్టర్ టి. శ్రీనివాసరావు, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ లు ముఖ్య అతిథులు గా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సులో జడ్జి మాట్లాడుతూ....ట్రాఫిక్ నియమాల పాటించడం వల్ల ప్రమాదాలను ఎలా నివారించవచ్చో, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం ప్రాధాన్యత, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల కలిగే ప్రమాదాలు, మైనర్లు వాహనాలు నడపడం వల్ల ఎదురయ్యే న్యాయపరమైన సమస్యలపై విద్యార్థులకు స్పష్టంగా వివరించారు. డా. టి. శ్రీనివాస్ రావుఅదనపు జిల్లా మరియు సెషన్స్ న్యాయమూర్తి, గోదావరిఖని, ఐ.సురత్ రాజ్ సింగ్, సెషన్స్ న్యాయమూర్తి, ఎన్. వెంకట సచిన్ రెడ్డి, ప్రధాన న్యాయమూర్తి (ప్రిన్సిపల్ జడ్జి), ధ్రువ వెంకటేష్ద్వితీయ అదనపు న్యాయమూర్తి (×× అదనపు జడ్జి), ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, ట్రాఫిక్ ఎస్ ఐ ప్రతినిధ రామరాజు, లాయర్లు, కోర్ట్ సిబ్బంది, ప్రభుత్వ, శ్రీ చైతన్య మహర్షి డిగ్రీ కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉషన్నపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యా సామాగ్రిని పంపిణీ చేసిన సర్పంచి రేకుల జ్యోతి-రఘు



**మన సాక్షి గొంతుక ప్రతినిధి //కాల్వ శ్రీరాంపూర్ (మేడిద రవీందర్ రెడ్డి)**కాల్వశ్రీరాంపూర్ మండలంలోని ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం గంగారం గ్రామసర్పంచి రేకుల జ్యోతి-రఘు గ్రామ కార్యవర్గ సభ్యులతో కలిసి పూర్వ ప్రాథమిక విద్యా సామగ్రి పలకలు, డ్రాయింగ్ పుస్తకాలు, క్రేయాన్స్, బొమ్మలు ఇతర వస్తువులను పిల్లలకు పంపిణీ చేశారు. ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఇటీవల పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రం ప్రారంభమైన విషయం విదితమే. ఇటీవల ఈ కేంద్రానికి రూ. 1.5 లక్షల విలువైన బోధనాభ్యాసన సామగ్రి వచ్చింది. గురువారం వాటిని పిల్లలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచి రేకుల జ్యోతి మాట్లాడుతూ పిల్లలు బాగా చదివి పాఠశాలకు, గ్రామానికి, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం ఆమె పిల్లల చేత ఇంగ్లీష్ రైమ్స్ పాడించారు. పిల్లలు ఇంగ్లీషు రైమ్స్ అభినయం చేస్తూ చక్కగా పాడడంతో సర్పంచి, ఉపసర్పంచి, వార్డు సభ్యులతో పాటు గ్రామ కార్యదర్శులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ ఊషన్నపల్లి పాఠశాలలోని పిల్లలకు స్వేచ్ఛాపూరిత వాతావరణంలో ఆటపాటలతో, భావనల (కాన్సెప్ట్) ఆధారిత విద్యాబోధన చేస్తున్నా మని, ఇది పిల్లల్లో శాశ్వతంగా గుర్తుండిపోతుందన్నారు. కష్టించి సంపాదించిన డబ్బును వృధా చేసుకోకుండా తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోనే చేర్పించాలని ఈర్ల సమ్మయ్య కోరారు. ఇంతకుముందు పాఠశాలలో ఐదో తరగతి విద్యార్థి ఆకారపు హరినాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య ఆధ్వర్యంలో ఈ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి హాజరైన సర్పంచి రేకుల జ్యోతి-రఘు, ఉప సర్పంచి మేడి అశోక్ గౌడ్, గ్రామ పంచాయతీ  కార్యవర్గం బాలుని చేత కేక్ కట్ చేయించి పిల్లల ఆనందోత్సాహాల మధ్య జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. హరినాథ్ రెడ్డి చక్కగా చదువుతూ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచి రేకుల జ్యోతి-రఘు,ఉప సర్పంచి మేడి అశోక్ గౌడ్, వార్డు సభ్యులు ఆవుల సునీత-తిరుపతి,చిక్కుల వంశీ, కూస లత, ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, గ్రామ కార్యదర్శి షోయబుద్దీన్, విట్టం సంపత్, ఎడ్ల స్రవంతి, పేరెంట్ ఆకారపు ప్రతాపరెడ్డి, పిల్లలు, పలువురు పాల్గొన్నారు.

### మున్సిపల్ పోరులో ఎన్నికల సంఘం నియమాలను

# పాటించాలి జిల్లా కలెక్టర్



**మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి జనవరి8** గురువారం రామాయంపేటలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ హాల్, స్ట్రాంగ్ రూమ్‌లను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఆర్డిఓ రమాదేవితో కలిసి పరిశీలించారు.ఎన్నికల ఓట్ల లెక్కింపుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు, కౌంటింగ్ హాల్, స్ట్రాంగ్ రూమ్‌లను సమగ్రంగా పరిశీలించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచనున్న బ్యాలెట్ పేపర్ల యొక్క భద్రత, సీసీ కెమెరాల ఏర్పాటు, మూడు అంచెల భద్రత, అగ్నిమాపక పరికరాలు, విద్యుత్ సరఫరా తదితర అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. కౌంటింగ్ హాల్‌లో టేబుళ్ల ఏర్పాటు, సిబ్బంది కూర్చునే విధానం, ప్రవేశనిష్క్రమణ మార్గాలు, కంట్రోల్ రూమ్ ఏర్పాట్లపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, ఓట్ల లెక్కింపు పూర్తిగా పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేస్తూ, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, పోలీసు శాఖ ఉన్నతాధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

### మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణను కలిసిన

# లింగంధన సర్పంచ్ నాగిళ్ల వెంకట్



**రంగా రెడ్డి, జనవరి 8 (మన సాక్షి గొంతుక ప్రతినిధి):** కేశంపేట మండలం లింగంధన గ్రామాభివృద్ధికి ఎంపీ నిధులు కేటాయించాలని సర్పంచ్ నాగిళ్ల వెంకట్... మహబూబ్‌నగర్ ఎంపీ శ్రీమతి డీకే అరుణను కోరారు.బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎంపీ కార్యాలయంలో ఆమెను కలిశారు. ఈ సందర్భంగా గ్రామానికి మూడు సీసీ రోడ్లు, మూడు హైమాస్ట్ లైట్లు కేటాయించాలని వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ సర్పంచ్ నాగిళ్ల వెంకట్‌ను శాలువాతో సత్కరించారు. గ్రామాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారని సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంతో లింగంధన గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి త్వరగా జరిగే అవకాశం ఉందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# డిప్యూటీ సీఎంకి కృతజ్ఞతలు తెలుపుతున్న ఇరు గ్రామ ప్రజలు

**మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్**బోనకల్ మండలం ఆళ్లపాడు గ్రామానికి 8 కోట్ల రూపాయలతో ఆళ్లపాడు-రావినూతల బీటి రోడ్డు నిర్మాణ పనులను  ప్రారంభించడం జరిగింది.ఈ రోడ్డు వలన ఆళ్ళపాడు- రావినూతల రోడ్డు సుగమం కానుంది.ఎన్నో ఏళ్ల రైతుల ఆకాంక్ష నెరవేరబోతోంది.ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి పైడిపల్లి కిషోర్ కుమార్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గాలి దుర్గారావు, మండల నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు,రావినూతల సర్పంచ్ భద్రు నాయక్, బోనకల్ గ్రామశాఖ అధ్యక్షుడు తోటపల్లి స్వామి,ఆళ్ళపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుంగ రాములు,బోనకల్, ఆళ్ళపాడు,రావినూతల కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు.



### బోనకల్ మండల కేంద్రంలో ఆర్టీవో కార్యాలయం

# కోసం స్థలం పరిశీలన

**మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్బోనకల్** మండల కేంద్రంలో ఆర్టీవో కార్యాలయం ప్రారంభించేందుకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు గురువారం బోనకల్ మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం వెనుక ఉన్న స్థలాన్ని వైరా ఆర్టీవో వరప్రసాద్, పరిశీలించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రమాదేవి,యు డి సి ఉపేందర్,ఆర్టీవో కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్న వార్డు మెంబర్ బండ ప్రభాకర్

**మన సాక్షి గొంతుక న్యూస్/జనగాం రూరల్:**మండలంలోని పెంబర్తి గ్రామానికి చెందిన 9వ వార్డు మెంబర్ బండ ప్రభాకర్ వార్డ్ పిల్లలకు ఆటలు ఆడేందుకు గ్రౌండ్ లేకపోవడం తెలుసుకొని,భూమి యజమానులతో మాట్లాడి తాత్కాలికంగా క్రికెట్ గ్రౌండ్ ఏర్పాటు చేశారు.అలాగే  గ్రౌండ్ ఏర్పాటుతో పాటు పిల్లలు క్రీడల్లో మరింత ఆసక్తితో పాల్గొని,ఆటల్లో మెరుగుపడాలనే ఉద్దేశంతో రెండు క్రికెట్ బ్యాట్స్, మరియు బాల్స్ కూడా అందించి క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ క్రీడలనుప్రోత్సహించడం జరిగింది.పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని,యువతను క్రీడల వైపు ప్రోత్సహిస్తున్న బండ ప్రభాకర్ కి వార్డు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

# తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో బీసీ సబ్ ప్లాన్ అమలుకు వినతిపత్రం:



**మనస్సాక్షి గొంతుక/మేడ్చల్ మల్కాజ్గిరి/తెలంగాణ క్రైమ్ బ్యూరో చీఫ్ పెల్లి మెల్లి సురేష్.**.తెలంగాణ రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల బీసీల సమగ్ర అభివృద్ధి కోసం ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ తరహాలోనే చట్టబద్ధమైన "బీసీ సబ్ ప్లాన్"ను తక్షణమే అమలు చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) డిమాండ్ చేసింది. రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీల సామాజిక, ఆర్థిక స్థితిగతులు మెరుగుపడాలంటే ప్రత్యేక బడ్జెట్ మరియు చట్టపరమైన రక్షణ అవసరమని పార్టీ బలంగా విశ్వసిస్తోంది. ఈ మేరకు పార్టీ అధ్యక్షులు తీన్మార్ మల్లన్న పిలుపు మేరకు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. 2014-2024 మధ్య కాలంలో బీసీల కోసం బడ్జెట్ కేటాయించినప్పటికీ, ప్రభుత్వాలు ఆ నిధులను పూర్తిగా ఖర్చు చేయకుండా మిగుల్చుకున్నాయని టీఆర్పీ ఆరోపించింది. వినతిపత్రం సమర్పణ: జిల్లా నాయకుల ఆధ్వర్యంలో కార్యక్రమంమేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఇంచార్జి సుధాగాని హరిశంకర్ గౌడ్ సూచన మేరకు, జిల్లా అధ్యక్షులు చక్రపాణి గౌడ్ ఆదేశాల అనుసారం, జిల్లా ఉపాధ్యక్షులు వల్లపు దేవేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో వివిధ అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు.అధికారులకు విజ్ఞప్తి: సామాజిక న్యాయం జరగాలంటే చర్యలు తక్షణమే చేపట్టాలిటీఆర్పీ నాయకులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్, బాచుపల్లి మండలి ఎమ్మార్వో వాణిరెడ్డి, మరియు కుత్బుల్లాపూర్ మండలి ఎమ్మార్వో అశోక్ కుమార్ కి వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆర్ గోపాల్ యాదవ్, పెల్లిమెల్లి సురేష్, నర్ర సాయి గణేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. కేవలం నినాదాలు కాకుండా, నిధులతో కూడిన చట్టబద్ధమైన సబ్ ప్లాన్ ద్వారానే బీసీలకు సామాజిక న్యాయం జరుగుతుందని, ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## వడ్డేపల్లి రాజేశ్వరరావు కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అనీష్ రెడ్డి



**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ జనవరి 8** హైదరాబాద్ బాలానగర్ లోని వడ్డేపల్లి రాజేశ్వరరావు ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి జ్ఞాపీకను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన దాసరి అనిష్ రెడ్డి దీపక్ గౌడ్ ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ శంకర్ రెడ్డి సురేందర్ రెడ్డి శ్రీశైలం రమేష్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ భాష సాంస్కృతిక పోటీల వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేసిన రాజనాల శ్రీహరి



**మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగీ నాగేందర్):** తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జేబీ కల్చరల్ ఆర్ట్ సొసైటీ ఆధ్వర్యంలో సంక్రాంతి సాహిత్య సాంస్కృతిక పోటీలకు సంబంధించిన గోడపత్రిక గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. తెలంగాణ సంస్కృతి గ్రామీణ వ్యవసాయ జీవన విధానానికి ప్రతిబింబించే సంక్రాంతిని పురస్కరించుకొని సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం పట్ల నిర్వాహకుల్ని రాజనాల శ్రీహరి అభినందించారు. తెలుగు జాతిని తెలుగు భాషని మరుగున పడుతున్న ప్రస్తుత సందర్భంలో ఇటువంటి భాషా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా తెలుగు భాష ఉన్నత్యాన్ని రాబోయే తరాలకు అందించే విధంగా సంస్థ కృషి చేయడాన్ని తోట హరీష్ (తెలంగాణ బులియన్ జ్యువలరీ అండ్ జెంట్స్ ఫెడరేషన్ స్టేట్ జాయింట్ సెక్రెటరీ & కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు) కొనియాడారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు జడల శివ హరిత మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ శనివారం ఉదయం 10 గంటల నుండి వరంగల్ నగరంలోని పోతన విజ్ఞాన పీఠం ఆడిటోరియం నందు వ్యాసరచన (అంశము: ప్రగతి పథంలో దేశాభివృద్ధి) చిత్రలేఖనం (అంశము: సమైక్య భారతి) కవితలు (అంశము: సంక్రాంతి విశిష్టత విశేషము) ముగ్గుల పోటి రంగవల్లులు (అంశము: గొబ్బెమ్మలు హరిదాసు గంగిరెద్దుల,పతంగులు సంక్రాంతి శోభ దృశ్యాలు) పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న వారికి అందరికీ ప్రశంసా పత్రంతో పాటు ప్రతిభ కనబరిచిన వారికి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.పోటీల్లో పాల్గొన దల్చినవారు ఎటువంటి రుసుము లేకుండా పాల్గొనవచ్చునని కాబట్టి మహిళలు విద్యార్థులు కవులు కళాకారులు పాల్గొనాలని తెలిపారు.కార్యక్రమంలో నాట్యాచార్యులు భుజంగరావు,ఎంఎస్ఎ జ్యువెలర్స్ అధినేత ఎండి అమీర్,గరిమెళ్ళ మదన్ రావు,పిఆర్ ప్రసాద్,రజిత,తదితరులు పాల్గొన్నారు.

## లయన్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అన్న వితరణ





**మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్**బోనకల్ మండల కేంద్రంలో లయన్స్ ఇంటర్నేషనల్ బోనకల్ వారి ఆధ్వర్యంలో అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లయన్స్ ఇంటర్నేషనల్ టీం సభ్యులు వారి సేవా కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ఇంటర్నేషనల్ బోనకల్ అధ్యక్షులు పాసంగులపాటి కోటేశ్వరరావు,పారా కోటేశ్వరరావు,ట్రెజరర్ చేబ్రోలు వెంకటేశ్వర్లు,రమ మరియు శ్రీపాటి నాగరాజు,యార్లగడ్డ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సీనియరు హమాలి మేస్త్రి పెద్దసహేబెల్లి మృతి బాధాకరం
## సర్పంచ్ పగడాల పున్నమ్మ సైదులు



**మన సాక్షి గొంతుక ప్రతినిధి తిరుమలగిరి సాగర్ మండలం కొండల్** తిరుమలగిరి సాగర్:తిరుమలగిరి గ్రామ వాస్తవ్యులు తిరుమలగిరి మొట్టమొదటి హమాలి మేస్త్రి, నాగార్జున సాగర్ హమాలి అసోసేషన్ గౌరవ అధ్యక్షులు, అనారోగ్యంతో మరణించారు అనే విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ పూనమ్మ సైదులు కుటుంబీకులను పరామర్శించి పార్థివ దేహాన్ని సందర్శించి, పులామాలలు, వేసి శ్రద్ధాంజలి ఘటించారు.అంతిమ యాత్రకు ఆర్థిక సహాయం కింద 10000వేవారి కుటుంబ సభ్యులకు అందించారు. స్థానిక సర్పంచ్ మాట్లాడుతూ"నా ప్రయాణం ఎప్పుడూ సామాన్యులతోనేడ పేద ప్రజలతోనే సాగింది.వారి ఆశలుఅభిలాషలు నెరవేర్చడం, వారి సమస్యలు వినడం, పరిష్కార దిశగా పని చేయడం నా బాధ్యతగా భావిస్తాను.ప్రజా సేవకుడునీ నేను సేవ చేయడమే నా కర్తవ్యం, నేను స్వచ్ఛమైన మనసుతో మంచి మనసుతో నా వెనుక అనేక రకాలుగా ఇబ్బంది పడుతున్న సమాజానికి, ఆపదలో ఉన్న పేదలకి, నా చేతనైన సహాయం చేస్తా అంటున్న సైదన్న. ఇలా తిరుమలగిరి చుట్టుపక్కల పరిసర ప్రాంత ప్రజలకు ఎలాంటి హానీ జరిగిన నేనున్నానంటూ ముందుకు వస్తూ సహాయం సేవ చేయడమే తన కర్తవ్యంగా మలుచుకుంటూ ప్రజల దీవెనలు పొందుతున్న మన పగడాల సైదన్న. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ,హమాలి సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు, సోమ సురేష్,సందీప్, సిరిమల్లె నాగరాజు, జకినాలపల్లి శివ, తదితరులు పాల్గొన్నరూ. మానవత్వం బ్రతికి ఉంది అనడానికి నిదర్శనం మన పగడాల కుటుంబం



అక్కన్నపేట్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను

## ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి జనవరి 8**

పాఠశాలలో బోధన విధానం, విద్యార్థుల హాజరు, పరీక్షల కోసం తీసుకుంటున్న చర్యలపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.

పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడం, బలహీన విద్యార్థులను గుర్తించి అదనపు శిక్షణ ఇవ్వాలని ఉపాధ్యాయులకు సూచించారు.విద్యార్థుల అభ్యాస స్థాయిని మెరుగుపర్చేందుకు రోజువారీ పరీక్షలు నిర్వహించాలని, తల్లిదండ్రులతో సమన్వయం పెంచాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల ఫలితాలు మెరుగుపడేలా ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని అన్నారు.నాణ్యమైన మధ్యన భోజనం అందించాలనీ నిర్వాహకులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పార్టీ మార్పుపై దుష్ప్రచారం నమ్మవద్దు...

కాంగ్రెస్ పార్టీ నాయకుడు పోతుల రాములు యాదవ్...



**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం**

ప్రజాసేవే తన జీవిత లక్ష్యమని, పదవుల కోసం రాజకీయాల్లోకి రాలేదని, పార్టీ మార్పుపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతుల రాములు యాదవ్ స్పష్టం చేశారు. కరోనా కష్ట సమయంలో గ్రామంలోని నిరుపేదలందరికీ మరియు గ్రామపంచాయతీ సిబ్బందికి నిత్యవసర సరుకులతో పాటు ఆర్థిక సాయం అందించానని పేర్కొన్నారు. గ్రామంలోని సుమారుగా 151 నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం,120 కుటుంబాలకు నిత్యవసర సరుకులను అందించడం తన మనసుకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చే ప్రతి ఆదేశాన్ని శిరసా వహిస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజల సంక్షేమమే తన రాజకీయ పునాది అని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతానని, పార్టీ బలోపేతమే తన ప్రధాన కర్తవ్యమని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ కోసం, ప్రజల కోసం పనిచేయడమే తన ధ్యేయమని రాములు యాదవ్ పేర్కొన్నారు. తనపై వస్తున్న దుష్ప్రచారాన్ని, ప్రజలు ,కార్యకర్తలు ,నాయకులు నమ్మవద్దని తెలియజేశారు.

## సన్న వడ్లకు బోనస్ ఎక్కడ....

సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు ఎండి ఫిరోజ్



**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం**

జనగామలో కేటీఆర్ పర్యటన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజాక్షేత్రంలో నిలదీస్తామని బీఆర్ఎస్ నేతలు ప్రకటించగా, దీనిపై మండల కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు ఎండి ఫిరోజ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీల అమలుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందని, సన్న వడ్లకు ఇచ్చే బోనస్ ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. రైతులకు ఇవ్వాల్సిన రైతు భరోసా పథకం ఎగనామం చేశారని, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ఏమైందని నిలదీశారు.మహాలక్ష్మి పథకం పేరుతో 2500 మహిళా పెన్షన్ పథకం పెట్టుకున్నారని, తులం బంగారం పథకం అటకెక్కిందని విమర్శించారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిని ప్రజాక్షేత్రంలో నిలదీస్తామని స్పష్టం చేశారు.మండల కాంగ్రెస్ నాయకులు కేటీఆర్‌ను విమర్శించే స్థాయిలో లేరని, ముందు తమ పార్టీ హామీల అమలుపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మీ స్థాయిని తెలుసుకొని మాట్లాడాలని కాంగ్రెస్ నాయకులకు రాబోయే ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికల్లో మండలంలోని అన్ని స్థానాలను బిఆర్ఎస్ జెండా ఎగరవేసి మండల ఎంపీపీ స్థానాన్ని కైవసం చేసుకుంటామని మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు ఫిరోజ్ ధీమా వ్యక్తం చేశారు.